





మృతుడి కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇటీవల మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆపార్టీ నేతలు రూ.5 లక్షలు ఆర్థిక సాయం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆ మొత్తాన్ని ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసంలో తెలుగుదేశం కేంద్ర కార్యాలయం పంపిన 5 లక్షల రూపాయల చెక్కును ఇందుకూరుపేట మండలం, కొమరిక గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పి తిరుపతి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మృతుడు తిరుపతి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న కార్యకర్తలను ఆదుకునే పార్టీగా తెలుగుదేశం పార్టీని అభివర్ణించారు.



చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

"కుబేర"ను చంపేస్తున్నారా..?

- బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం
- పోలీసుల విచారణ నత్తనడక
- 8 నెలల 15 రోజులు కేసులో అతీగతి లేదు
- యాక్సెస్ బ్యాంక్‌లో దేశవ్యాపిత కుంభకోణం
- కోర్టును ఆశ్రయిస్తున్న బాధితులు

నెల్లూరు యాక్సెస్ బ్యాంక్‌లో భారీ దోపిడీకి పాల్పడిన కుబేరా టీమ్ ...అవినీతి, అక్రమాలు రాష్ట్రమే కాదు... దేశ మంత విస్తరించినట్లు విశ్వసనీయ సమాచారం.. ."కుబేరా నెల్లూరు" పేరుతో జులై 20న 'ప్రజాశక్తి'లో ప్రచురితమైన విషయం తెలిసిందే. ఇప్పటికి ఈ కేసు బయట కొచ్చి 8 నెలల 15 రోజులు..మీడియాలో వచ్చి సుమారు 46 రోజులు..చదువు లేని నిరుపేదలు.. బయట ప్రపంచం తెలియని వ్యక్తులు ఈ కుంభకోణంలో బలిపశు యారు..ఒక్క రూపాయి తీసుకోకుండానే యాక్సెస్ బ్యాంక్‌లో కోట్లు దిగమింగిన విషయం స్పష్టంగా కనిపిస్తోంది...బ్యాంక్ అధికారులు తమ ఉద్యోగులు, సిబ్బందిని కాపాడుకునే పనిలో ఉన్నారు... పోలీసులు ఈ కేసులో ఎందుకో ముందుకు కదలడం లేదు... ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడం లేదు... వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి...కోవూరు అరుణ... కాకాణి గోవర్ధన్‌రెడ్డి...కేసుల్లో ఆఘమేఘాల్లో స్పందించిన పోలీసు శాఖ నిరుపేదల విషయంలో ఎందుకు మౌనం వహిస్తోంది.. ఈ కేసులో పెద్దలు ఎవరు అనే సందేహం కలుగుతోంది....



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు యాక్సెస్ బ్యాంకు కుంభకోణంతో రాష్ట్రమంతా జరిగింది. ముగ్గురో, నలుగురో వ్యక్తులున్నారనే అనుమానాలు నిన్నటి వరకు ఉండేవి. ప్రస్తుత పరిస్థితులు చూస్తే ఆది దేశవ్యాపిత కుంభకోణంగా తెలుస్తోంది.ఓ పథకం ప్రకారం బ్యాంక్ సిబ్బంది, ఉద్యోగులు ఈ భారీ అవినీతికి పాల్పడినట్లు సమాచారం. మొత్తం విషయంలో పెద్ద తలకాయలు ఉన్నట్లు అమానాలు వస్తున్నాయి. ఇందుకు ప్రస్తుతం జరుగుతోన్న పరిణామాలు అద్దం పడుతున్నాయి. ప్రస్తుతం నెల్లూరు యాక్సెస్ బ్యాంక్ కుంభకోణం, టెక్నాలజీని ఉపయోగించుకొని అందినకాడికి దోచేశారు. ఆర్‌బిఐ నూతన నిబంధనలు ఎందుకు తీసుకొచ్చింది. ఒక్క యాక్సెస్ బ్యాంకులోనే ఎందుకు జరిగింది..అందులోనూ చదువులేని, హరిజన, గిరిజనులనే ఎందుకు టార్గెట్ చేశారు.. బయట ప్రపంచం తెలియని అమాయక జనం అయితే తమకు అనుకూలంగా ఉంటుందని ఈ తంతు అంతా జరిపారు. ఇప్పుడు కుబేరా టీమ్ అనుకున్నదే జరుగుతోంది. బాధితులు అటు పోలీసులు, ఇటు కోర్టు, అధికారుల వద్దకు వెళ్లే శక్తి కూడా లేకుండా పోయింది. తాము చేయని తప్పునకు శిక్ష అనుభవిస్తున్నారు. నెల్లూరులో జరిగిన కుంభకోణంలో 1. జాలే వాసుదేవనాయుడు 2. అల్లాభక్ష 3. శివకుమార్ 4. వెంకటేష్‌లు ఫేక్ సాఫ్ట్‌వేర్ కంపెనీల పేరుతో ఈ మోసానికి పాల్పడినట్లు గుర్తించారు. 1. అవి నెట్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్.. 2. ఎంఆర్ ఇన్ఫ్రా లైన్, 3. గ్లోబల్ సొల్యుషన్ 4. క్యాపిటల్ ట్రీ స్టాఫ్ వేర్ కంపెనీల పేరుతో వ్యవహారం నడిపినట్లు గుర్తించారు. జిల్లా వ్యాపితంగా ఎస్‌సి, ఎస్‌టి,బిసిల్లో కూలీ పనులు చేసుకొనే అమాయకులను వాడుకున్నారు. . ఒక్కో వ్యక్తికి తమ కంపెనీ నుంచి నెలకి రూ.75 వేల జీతం వస్తుందని రికార్డులు సృష్టించారు. ఒక్కో వ్యక్తికి రూ.15 లక్షలు రూ.1.50 కోట్ల మేర కొల్లగొట్టారు. ఇది ప్రపంచానికి తెలిసిన విషయం . దీని వెనక ఎవరు ఉన్నారు. నగదు రికవరీ, అరెస్ట్‌లు, పేదలకు న్యాయం చేయాల్సిన బ్యాంకు అధికారులు, ఇటు పోలీసులు ఓ పథకం ప్రకారమే 'కుబేరా' ను చంపేశారనే విమర్శలు వస్తున్నాయి. పేదవాడికి న్యాయం అంత త్వరగా జరగదని ఈ సంఘటనలు గుర్తు చేస్తున్నాయి...

'కుబేర' ను చంపేస్తున్నారా....?

యాక్సెస్ బ్యాంక్ 8 నెలల 15 రోజుల క్రితం బయటపడిన భారీ కుంభకోణంలో ఏం జరిగిందో తేల్చాల్సిన పోలీసు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బ్యాంక్ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఓ పథకం ప్రకారం ఈ కేసును పక్కన పెట్టేశారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నెల్లూరు యాక్సెస్ బ్యాంక్ మేనేజర్ మధన్‌మోహన్‌రావు 2024 డిసెంబర్ 12న ముత్తుకూరు పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నెంబర్ 179-2014 పేరుతో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఒక్క అడుగు ముందుకు నడవలేదు. అప్పట్లో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓ పోలీసు అధికారి కుంభకోణానికి పాల్పడిన వ్యక్తులను పిలిపించి, మాట్లాడి,. సర్దుబాటు చేసుకున్నట్లు విమర్శలున్నాయి. సుమారు ఏడు నెలలు ఈ కేసును పోలీసులు పక్కా పథకం ప్రకారం పడేశారు. ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఈ ఏడాది జులై 20న "ప్రజాశక్తి" దీనిని బయటకు తీసుకొచ్చింది. ఇప్పటికి సుమారు 46 రోజులు గడిచింది. రెండు, మూడు రోజులు హడావుడి చేసిన పోలీసులు కేసును సీరియస్‌గా తీసుకోవడం లేదని తెలుస్తోంది. నిరుపేదలు, కోట్ల రూపాయల అవినీతి కేసులో సాధారణంగా సిట్, లేదా సిఐడి వంటి ప్రత్యేక బృందాలను నియమిస్తారు. ఇలాంటి కేసుల అంత తేల్చుతారు. గతంలో అగ్రిగోల్డ్, అక్షయ గోల్డ్, హిమ్ వంటి వంటి కేసుల్లో ప్రత్యేక దర్యాప్తు సంస్థలకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ కేసును మాత్రం బయటకు ఇవ్వడం లేదు. నెల్లూరు రూరల్ పోలీసులకు అప్పగించారు. అప్పటి నుంచి ఈ ప్రాంతాల్లో వివాదాలు నడుస్తున్నాయి. కొద్ది రోజులు వైసిపి నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్ డ్రామా సాగింది. కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వివాదం. అటు తరువాత కోవూరు మహిళ అరుణ ఉదంతం...ఈ కేసుల్లో పోలీసులు కేవలం వారం రోజుల్లోనే స్పందించారు. కేసు కట్టారు. విచారించారు. అరెస్ట్ చేశారు. రిమాండ్‌కు పంపారు... ఈ కేసుల కన్నా పెద్దదిగా బావిస్తోన్న కుబేరా కేసులో పోలీసులు 8 నెలల 15 రోజుల నుంచి ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారో అనుమానాలకు తావిస్తోంది. బ్యాంక్ అధికారులు నోరు మెదపడం లేదు. ఇది దేశవ్యాపిత కుంభకోణంగా అనుమానిస్తున్నారు. అందుకే ఓ పథకం ప్రకారం బ్యాంక్ అధికారుల, పోలీసులు చంపేసే ప్రయ్నాతాలు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు....

న్యాయం కోసం బాధితుల పోరాటం..!

కుబేరా కుంభకోణంలో ఇరుకున్న బాధితులు న్యాయం కోసం పోరాట బాట పడుతున్నారు. నెల్లూరుతోపాటు రాష్ట్ర వ్యాపితంగా వందలాది మంది బాధితులున్నారు. వారికి తెలియకుండానే కోట్లు దోచేసుకున్నారు. ఇప్పుడు యాక్సెస్ బ్యాంక్ అధికారులు తమకు అప్పు చెల్లించాలని నోటీసులు జారీ చేస్తున్నారు. బకాయిలు వసూళ్ల చేయడానికి ప్రత్యేక ఏజెన్సీలకు కాంట్రాక్ట్ ఇచ్చారు. రోజు బాధితులను ఫోన్లో, నేరుగా వచ్చిన హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తాము తీసుకొని అప్పులు బెదిరింపులు, న్యాయం కోసం కోర్టుకు వెళ్లాలంటే చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో బాధితులు లబోదిబో అంటున్నారు. కొందరు అప్పులు చేసుకొని లాయర్ల ఏర్పాటు చేసుకుంటున్నారు. పేదల ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం నిరుపేదలకు ఇంత పెద్ద అన్యాయం జరిగింతే నోరు మెదపకపోవడం విచారకరం . ఏం చేస్తుందో చూడాలి.

టీచర్లు ఎంపిఎస్ వ్యవస్థను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు



ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ ఆనంద్

రానున్న ఐదు పది సంవత్సరాల కాలంలో విద్య వ్యవస్థలో వచ్చే మార్పులు దృష్టిలో ఉంచుకొని టీచర్లు తనుగుణంగా శిక్షణ పొందాలని కలెక్టర్ ఓ .ఆనంద్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు బహికరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిఎస్(మోడల్ ప్రైమరీ స్కూల్) వ్యవస్థను విజయవంతంగా నడిపించే బాధ్యత టీచర్‌దే అన్నారు. జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో 50 శాతం వంతున విద్యార్థులు విద్యని అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు సమన్వయంతో పని పనిచేసే విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావచ్చని, అందరూ మన పిల్లలు లేని భావించాలన్నారు. నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి పదవిని అలంకరించిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అదేవిధంగా అబ్దుల్ కలాం కూడా ఉన్నారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు మాట్లాడుతూ జిల్లాలో 15 మంది స్కూల్ అసిస్టెంట్లు 25 మంది సెకండ్ గ్రేడ్ టీచర్లు, ఇద్దరు స్పోర్ట్ టీచర్లకు సంబంధించి ఉపాధ్యాయ అవార్డులు ప్రదానం చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి విజయ కుమార్, సమగ్ర శిక్ష అభియాన్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సముచిత రీతిలో సత్కరించి మెమెంటోలు బహూకరించారు

7న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు: ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు నెల్లూరులోని సరస్వతి నగర్ రత్నం హైస్కూల్ ఎదురుగా ఉన్న చెన్నయ్ హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సెంటర్ నిర్వాహకులు ఎస్‌వి రమేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం చెన్నయ్ హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నయ్‌కి చెందిన ప్రైమ్ ఇండియన్ హాస్పిటల్స్ సహకారంతో ఈ వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో ప్రైమ్ ఇండియన్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ ఆర్. కన్నన్, షుగర్ నిపుణుడు డాక్టర్ కొత్తందారామెన్, ఎముకల నిపుణుడు డాక్టర్ వేలు మురుగన్, నరాల నిపుణుడు డాక్టర్ శ్రీవర్ధన్, స్త్రీల వైద్య నిపుణుడు డాక్టర్ చిత్ర భాస్కరన్ పాల్గొని వైద్యసేవలం దిస్తారన్నారు. జిల్లాకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు, ఎముకలు, నరాలు సమస్యలతో బాధపడు తున్నావారు, అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలు తమ ఉన్న మెడికల్ రికార్డ్స్ తీసుకొని ఈ వైద్యశిబిరానికి విచ్చేసి వైద్యసేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో ఈసీజీ, బీపీ, షుగర్ వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు. ప్రైమ్ హాస్పిటల్స్ గత 16 ఏళ్లుగా అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ, ప్రతినెలా నగరంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్యసేవలం దిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. సమావేశంలో ప్రైమ్ హాస్పిటల్స్ ప్రతినిధులు దామోదర్, సతీష్ పాల్గొన్నారు.

బిఆర్.ఆక్స్‌ఫర్డ్‌లో టీచర్స్‌డే

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని బి.ఆర్ ఆక్సఫర్డ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పామూరు రోడ్డులోని స్పోర్ట్స్ క్యాంపస్ లో శుక్రవారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. వందలాది విద్యార్థుల మధ్య కార్యక్రమానికి వచ్చిన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులను యాజమాన్య సిబ్బంది ఘనంగా సన్మానించి, అందరికీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ.. ఉత్తమమైన వ్యక్తిని తయారు చేయడమే విద్య పరమార్థమని అది ఒక్క గొప్ప ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, అకడమిక్ డైరెక్టర్ బి.నరేంద్రబాబు, కాలేజీ ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, కాలేజ్ డీన్ షావుల్ హమీద్, ప్రిన్సిపల్స్ ఇర్ఫాన్, పొన్నగంటి వెంకటరావు, వెంకా రెడ్డి,తదితర ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రకాశం'లో

ప్రజాశక్తి-కందుకూరు: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల కారెస్పాండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ విద్యార్థులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కారెస్పాండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్,.ప్రిన్సిపాల్ డాక్టర్ చడలవాడ రవికుమార్ మాట్లాడారు.

ప్రజాశక్తి-నెల్లూరు: గురువుల దినోత్సవాన్ని పురస్కరించుకోని వాకర్స్ గ్రూపు ఆధ్వర్యంలో నాసిన సురేంద్రబాబు టీచర్ (కోడూరుపాడు), శెట్టిపల్లి వీర రవీంద్రబాబు టీచర్ (సంగం మర్రిపాడు)లను ఘనంగా సత్కరించారు.

పెన్షనర్స్ భవన్‌లో

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్స్ భవన్‌లో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కమిటీ గౌరవాధ్యక్షులు విటపు బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర పెన్షనర్ల అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పెన్షనర్స్ భవన్ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన వారి వివరాలకు సంబంధించిన శిలాఫలకను ఆవిష్కరించారు.

"ప్రసన్నన్న ఇంటిపై దాడి దుర్మార్గం"

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు నగరం, సుజాతమ్మ కాలనీలోని మాజీ ఎంఎల్ఎ నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో హుందా రాజకీయాలకు, జిల్లా ప్రజలతో సత్సంబంధాలు కలిగిన కుటుంబం నల్లపురెడ్డి కుటుంబం. అన్నారు. జిల్లా రాజకీయాల్లో దైవంగా భావించే వ్యక్తి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలుగుగంగ, సోమశిల ప్రాజెక్టులను రైతులకు అందించి ప్రయోజనం చేకూర్చారన్నారు. అక్రమ కేసులు బనాయించడంలో ఎస్‌పి పిహెచ్‌డి చేసినట్లున్నారని విమర్శించారు.



శాంతి సందేశం ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు: ఈద్ మిలాద్‌దున్‌నబి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని 29వ డివిజన్ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ ప్రాంతంలో మహమ్మద్ ప్రవక్త శాంతి సందేశ ర్యాలీ నిర్వహించారు. మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ నగర్ లో నీ మదరస తీబుల్‌ఇస్లాం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తవల్లి హాజీ ముజీర్ అహ్మద్ ముఫీజుల్ రెహమాన్ , సయ్యద్ జిలానీభాష, సయ్యద్ అన్వర్, , షేక్ ఇస్మాయిల్, షేక్ షాన్వాస్, షేక్ ఉస్మాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్‌లో వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జరీ సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని మెడికవర్ వైద్యశాలలో వాస్కులర్ ఎండోవాస్కులర్ సర్జరీ సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ సర్జరీ విధానంలో మధుమేహ వ్యాధితో బాధపడుతున్న వారు ప్రమాద వశాత్తు కాళ్లకు గాయాలై బాధపడుతున్న వారు, రక్త ప్రసరణ నిలిచిపోయి కాలి వేళ్ల నల్లగా మారిపోతున్నా వారికి రక్త ప్రసరణ మెరుగుపరిచడంతోపాటు వెరికోస్ వెయిన్స్‌కు ఆధునిక పరిష్కారం లభిస్తుందని వాస్కులర్ సర్జన్ డాక్టరు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షుగరు పేషెంట్స్ కాళ్లు, వేళ్ల కోల్పోకుండా రక్త ప్రసరణ మెరుగుపరిచే చికిత్సలు, వెరికోస్ వెయిన్స్‌కు ఆధునిక పరిష్కారాలు, డయాలిసిస్ పేషెంట్స్ కోసం ఆధునిక శస్త్రచికిత్సలు మెడికవర్ వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. బాధపడుతున్న వారికి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సెంటర్ హెడ్ జి. రంజిత్ రెడ్డి , మెడికల్ సూపరింటెండెంట్ అభిజిత్, మార్కెటింగ్ హెడ్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు 'చిత్తారు'

ప్రజాశక్తి-కందుకూరు: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేయుచున్న చిత్తారు వెంకటేశ్వర్లు శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా కలెక్టర్ ఓ ఆనంద్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకి ఉన్నతమైన బోధన అందించి డ్రాప్ ఔట్స్ ని పాఠశాలలో చేర్పించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నందుకుగాను తల్లిదండ్రులు లేని విద్యార్థులకి చేయూతనందించి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దారు.కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, డిఇఒ బాలాజీ రావు, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎపిఎస్‌ఆర్‌టిసి రీజినల్ చైర్మన్ ఎస్ సురేష్ రెడ్డి సమగ్ర శిక్ష పిఒ వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

ఎపిపిఎస్‌సి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు


ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ఎలాంటి అవకతవకలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖ అధికారులతో, చీఫ్ సూపరింటెండెంట్లు కాలేజీ యాజమాన్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు రెండు పూటలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు ఈ పరీక్షలు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జిల్లా మొత్తం 15 కాలేజీలలో 6600 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఇన్విజిలేటర్లు, కాలేజీ యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

ప్రజాశక్తి-నెల్లూరు: ఒకరి నేత్రదానంతో ఇద్దరికీ చూపు ప్రసాదించొచ్చని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎం. శార్వాణి తెలిపారు. 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నగరంలోని నెల్లూరు స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

విద్యాశాఖ డైరెక్టర్‌గా 'పోకూరి'

ప్రజాశక్తి-కందుకూరు: సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే ఇంటూరి ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ శ్రీకాంత్‌లకు పోకూరి రాంబాబు దన్యవాదాలు తెలిపారు. సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీలో సేవలు అందించినందుకు పోకూరి రాంబాబుకు విద్యాశాఖ డైరెక్టర్ పదవి వరించింది.ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకి, అదేవిధంగా తనను ప్రోత్సహించి తనకు ఈ అవకాశం రావడంలో కీలకపాత్ర వహించిన కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు కి,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,కడా చైర్మన్, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి, ఎపిఎడ్యకేషన్ చైర్మన్ కుప్పం రాజశేఖర్ కి,కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులందరికీ పోకూరి రాంబాబు ధన్యవాదాలు తెలియజేశారు.



కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగో లు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యు లు మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల ంలోని నరుకూరు లో మాట్లాడుతూ ధాన్యం కొనుగో లు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చే యాలని తెలిపారు.

'పేముల'కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు , జరుగుమల్లి మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు పేముల విజయనిర్మల ఆంధ్రప్రదేశ్ నాటక రంగం అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన శుభసందర్భంగా శుక్రవారం పైడిపాడు గ్రామంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే. ఈసందర్భంగా మోషే మాట్లాడుతూ నాటక రంగం అకాడమీ కార్పొరేషన్ లో విజయనిర్మలకు డైరెక్టర్ గా అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి , మారిటైమ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ , దామచర్ల పూర్ణచంద్రరావు , పోకూరి రవీంద్ర బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు..




రైతుల పక్షాన వైసిపి పోరు

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్రంలో రైతులు ఎరువులు అందక,యూరియా కోసం పగలంతా పడిగాపులు పడుతూ అల్లాడిపోతున్నారని వైసిపి మాజీ ఎంఎల్ఎ బుర్రా మధుసూదన యాదవ్ చెప్పారు. పంటలు దక్కించుకోవడానికి బస్తా ఎరువు దొరక్క అన్నదాత ఆరాటపడుతున్నా ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్టు అయినా లేదని అందుకే రైతుకు మద్దతుగా ఈనెల తొమ్మిదో తారీఖున రైతులు అడిగినంతగా యూరియా సప్లై చేయాలని డిమాండ్ చేస్తూ రైతు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు.

రక్తదానం చేసిన 'నల్లూరి'

ప్రజాశక్తి-కందుకూరు

:ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ లో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక పేషెంట్ కి అత్యవసరంగా రక్తం అవసరమని తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ వాట్సఅప్ గ్రూప్ సభ్యుడు అయినా కందుకూరు పట్టణం సింహాద్రి నగర్ కి చెందిన నల్లూరి జనార్దన్ రావు వెంటనే స్పందించి ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదనం చేసిన నల్లూరి జనార్దన్ రావుకి పేషంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

గురువులు ప్రపంచ విజ్ఞాన వికాసానికి వారధులు

ప్రజాశక్తి-కందుకూరు: గురువులు ప్రపంచ చదువుల వారధులని కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు షేక్ నాగూర్ వలి అన్నారు. గురుపూజ దినోత్సవ వేడుకలో భాగంగా తొలుత ఆయన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ గురువులు నిరంతరం విద్యార్థులకు మార్గదర్శకుల న్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులను అధ్యాపకేతర సిబ్బందిని దుశ్శాలువాలు కప్పి,కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించారు.

CHANGE OF NAME

I, BUDAMAGUNTA BHARATHI (Old name), Residing at Flat No. 401, Anandanilayam, Magunta Layout, Nellore - 524003, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

BANALA BHARATHI

(New name)

W/o.BANALA GOVARDHAN.

I further declare that Both names are one and the same person.

CHANGE OF NAME

I, PALAVELLI PARTHA SARATHI (OLD NAME), Son of PALAVELLI SUBHASH CHANDRA BOSE, Resident of Flat No. 301, Srinivasa Nilayam, Darga Street, Balaji Nagar, Nellore City, SPSR Nellore District, A.P hereby declare that I have changed my name as

PALAVELLI PARDHA SARADHI

(New Name)

Henceforth, I will be known as

PALAVELLI PARDHA SARADHI

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.

O.S.No. 62 / 2025

Canara Bank,
Erstwhile Syndicate Bank,
Represented by its **Manager,**
Adityanagar Branch, Nellore City,
SPSR Nellore District. - Plaintiff

Vs

Raju Seshaiah - Defendant

Notice

To,
Raju Seshaiah, S/o **Raju Subbaiah,**
Flat No.402, Pavani Supreme,
5th Floor, Madhura Nagar,
Near Childrens Park, Nellore-524002.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే18-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In The Court of The Principal Junior Civil Judge : Gudur

O.S.No. 228 / 2024

Rayapaneni Siva Prasad - Plaintiff

Vs

1. Rayapaneni Mallikarjuna Rao
and 4 others - Defendants

Notice

To
D3. Patcha Prabavatamma
W/o **Srinivasula Naidu**
Residing at Near Water Tank
Podalakur Road, Vengalrao Nagar
Nellore City, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీ మీద పైవారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-9-2025ది** కి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేళ్ళ ఉపేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.

O.S.No. 431 / 2024

Union Bank Of India,
Erstwhile Corporation Bank,
Muthukur Branch, Nellore District,
Rep. by its **Branch Manager** - Plaintiff

Vs

Rahmuddin Ansari - Defendant

Notice

To,
Rahmuddin Ansari,
S/o **Jamaluddin,**
Epuru Village, Muthukur Mandal,
SPSR Nellore District-524344.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే18-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

పలుచోట్ల గురుపూజోత్సవ వేడుకలు



ప్రజాశక్తి-కావలి : సృష్టిలో గురువు స్థానమే అత్యున్నతమని, గురువును పూజించడం అనేది మొట్టమొదట భారతీయ సనాతన సంస్కృతి అని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలో ఎంపికైన 15మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంఇఒలు బంది గోవిందయ్య, ఎ.వెంకట సుబ్బయ్య, కావలి ఎఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఎంపిడిఒ సి.హెచ్.శ్రీదేవి, టిడిపి కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, పోతుగంటి శ్రీకాంత్, పొట్లూరు శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబు నాయుడు, నాయుడు రాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని ఉపసానగొర్లెం సంయుక్త 'సేవ' సంస్థ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎం వి ఎస్ ప్రసాద్ రావు, జి కళ్యాణి, ఎం అజిత్ బాబు, నెల్లూరి శివప్రసాద్ రెడ్డి, పి వి సాయిశ్రీ, షేక్.సుల్తాన్ బీబీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బెజవాడ రవి కుమార్, డాక్టర్ సి.హెచ్.విజయ భాస్కరరావు డాక్టర్ కె.శివప్రసాద్, విశ్రాంత బిసి వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఖాదర్ బాషా, కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిగిరి మండల విద్యాశాఖ అధికారులు గోళ్ల సురేష్, బి.రామానుజయ్య ఆధ్వర్యంలో భారత దేశ మాజీ రాష్ట్రపతి, ఉత్తమ ఉపాధ్యాయులు, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 2025వ సంవత్సరానికి నామినేట్ చేయబడిన 17మందికి మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంఇఒలు, ఉపాధ్యాయ సంఘాలు సంయుక్తంగా ఘనంగా సన్మానం చేశారు.

ప్రజాశక్తి-జలదంకి : విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే గురువుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జలదంకి శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ అయ్యపురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియపరిచారు. వివరాల ఆ పాఠశాల ఉపాధ్యాయ విద్యార్థులు అందరూ కలిసి పాఠశాల కరస్పాండెంట్, భారత విద్యా శిరోమణి బిరుదులు సన్మానించి సత్కరించారు.

హ్యాండ్ క్రాఫ్ట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా 'పుట్టం'



ప్రజాశక్తి-మర్రిపాడు : రాష్ట్ర హ్యాండ్ క్రాఫ్ట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా చాబోలు గ్రామ టిడిపి నాయకులు పుట్టం శ్రీనివాసులు రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ అవకాశం కల్పించిన తమ అభిమాన నాయకులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని విజయవాడలోని మంత్రి కార్యాలయంలో కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. నమ్మకానికి, విశ్వాసానికి మారుపేరు ఆనం రామన్న అనితమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్, భీమవరం సొసైటీ అధ్యక్షులు యర్రమళ్ళ చిన్నారెడ్డి, బుధవాడ సొసైటీ అధ్యక్షులు వనిపెంట సుబ్బారెడ్డి, మండల టిడిపి ఉపాధ్యక్షులు శేషం హజరత్ బాబు యాదవ్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి నారాయణ రెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షులు గుర్రం నాగేశ్వరావు, మండల టిడిపి యువ నాయకుడు గంగినేని శ్రీనివాసులు నాయుడు, కంద్రిక టిడిపి నాయకులు గుర్రం తిరుపాల్ నాయుడు, తిక్కవరం టిడిపి నాయకులు చంద్ర పాల్గొన్నారు.

పిఎసిఎస్ చైర్మన్ ప్రమాణస్వీకారం



ప్రజాశక్తి-కావలి : కావలి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) చైర్మన్‌గా కాటా భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లుగా సోమయ్యగారి రమణ, కమతం ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. కావలి శివాలయం పక్కన ఉన్న కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. తమకు అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తామని చైర్మన్, డైరెక్టర్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, కండ్లగుంట మధుబాబు నాయుడు, పోట్లూరు శ్రీనివాసులు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, జలదంకి మండల టిడిపి అధ్యక్షులు మధుమోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మస్తాన్, చిలకపాటి శ్రీనివాసులు, జనిగర్ల మహేంద్ర యాదవ్, పలు సొసైటీల ప్రెసిడెంట్లు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, తదితరులున్నారు.

ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ముత్తుకూరు : రైతు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర ఎక్కడ ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రం శ్రామిక భవనంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గడ్డం అంకయ్యతోపాటు కమిటీ సభ్యులు పట్టపు జయరామయ్య, షేక్ మస్తాన్‌షా, కల్లూరి నాగరాజా, నక్క శాంప్రసాద్, గోడ భాస్కర్, బి.మోహన్ రావు, షేక్ సలాంతో కలిసి ఆయన మాట్లాడారు. రైతులు పండించిన రెండవ పంటకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తుందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఈ సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి పుట్టికి రూ.20306, సాధారణ రకానికి పుట్టికి రూ.20,136 రైతులకు అందించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 9న తేదీన జిల్లా కేంద్రం గాంధీబొమ్మ వద్దనుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రదర్శన, రాయబారం కార్యక్రమం జరుగుతుందని రైతులందరూ అధిక సంఖ్యలో విచ్చేయాలని జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు పిలుపునిచ్చారు. ఇప్పటికే రైతు మిల్లర్లు తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని, అంతేకాకుండా కౌలు రైతుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో మూడు లక్షల ఎకరాల్లో రెండో పంట సాగు చేయగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే మద్దతు ధర లేకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు కల్పిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు కొనుగోలు కేంద్రాలు తెరవాలని, ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే అంశంపై కరపత్రాలు విడుదల చేశారు. సమావేశంలో నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న చంద్ర రాజగోపాల్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా రైతుసంఘం గౌరవాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరావు ఆధ్వర్యంలో రైతుసంఘం మండల మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ 9వ తేదీ నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు జరిగే రైతుల డిమాండ్స్ నెరవేర్చేందుకు ప్రభుత్వ నిరదిష్ట ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ సీజన్లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి పుట్టికి రూ.23306 సాధారణ రకానికి పుట్టికి రూ.20136 రైతులకు అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం యూరియా రైతులకు తగినంత అందటం లేదన్నారు. రైతులు వద్ద మిల్లర్లు రూ.4వేల నుంచి రూ.6వేల వరకు తగ్గించి కొనుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అమలు కాలేదన్నారు. కనీస మద్దతు సాధించుకు నేందుకు చేపడుతున్న రైతాంగ రాయబారం కార్యక్రమానికి కౌలు రైతులు, రైతులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రైతుసంఘం కమిటీ ఎన్నికైంది. ఈ ఎన్నికలో సిపిఎం మండల రైతుసంఘం అధ్యక్షులుగా సిద్ధవరపు ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శిగా మైపాటి కోటేశ్వర రావు, ఉప కార్యదర్శిగా యాదగిరి ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

9న జరిగే ధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం, మద్దతు ధరల కోసం 9వ తేదీ కలెక్టరేట్ వద్ద జరుగుతున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సమావేశాన్ని ముత్యాల నాగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మూలాం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు అలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ మాట్లాడారు. ధాన్యానికి మద్దతు ధర కోసం, కొనుగోలు కేంద్రాల కోసం 9వ తేదీ వికాస్ గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు జరుగుతున్న ప్రదర్శన ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని, 12వ తేదీ సౌతమోహనపూర్‌లో జరుగుతున్న సీతారాం ఏచూరి వర్ధంతి సభను మండలం నుంచి సభ్యులు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎంవి రమణ, ముత్యాల నాగయ్య, జి.సుధీర్ ఎడవల్లి రమణయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, పర్వూరు ప్రభాకర్, పాదర్తి మస్తానయ్య, శ్రీపతి వెంకయ్య, అచ్చి అనంతయ్య, శ్రీపతి దయాకర్, గుంటి నాగరాజు, గద్దం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా 31మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.18,07,248 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీటిని లబ్ధిదారులకు ఎంఎల్ఎ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన వారు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇప్పటి వరకు 902మంది దరఖాస్తు చేసుకున్నారని, 587మందికి ఇప్పటివరకు చెక్కులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. మొత్తం రూ.5,44,41,980 ఇప్పటివరకు అందించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఎల్ఎ తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మిడ్డే మీల్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో మధ్యాహ్న భోజన పథకం 5వ మండల మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి రెహానాబేగం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని, ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలు ఇవ్వాలని, పిల్లలకు మెనూ ఒక్కొక్కరికి రూ.20 చొప్పున ఇవ్వాలన్నారు. గ్రామాలలో రాజకీయ వేధింపులు ఆపాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ఎంఇఒలు ప్రతినెల భోజన కార్మికులతో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భోజన కార్మికుల పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామన్నారు. అదేవిధంగా స్కూల్లో పనిచేసే స్వీపర్‌లకు బాతురూములు శుభ్రం చేసే కిట్లు పెనాయిల్, యాసిడ్, చెప్పులు, గ్లౌజులు, చీపుర్లు ఇవ్వడం లేదని తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. స్కూళ్లల్లో ఉన్న వాటర్ ట్యాంకర్లు శుభ్రం చేయమంటున్నారని లేదా డబ్బులు ఇచ్చి శుభ్రం చేయించండి అని అంటున్నారని తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. దానిని వెంటనే ఖండించాలని స్కూళ్లలో టాయిలెట్స్ క్లీన్ చేసే దానికి మెటీరియల్ కిట్లు ప్రభుత్వమే సప్లై చేయాలని, స్వీపర్లు ఎల్లి పరిస్థితులో కొనుగోలు చేసి చేయాలాదన్నారు. ఈ విషయాన్ని డిఈఓ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా బత్తుల రత్నయ్య, అధ్యక్షులుగా మల్లీశ్వరి, కార్యదర్శిగా రాములమ్మ, సహాయ కార్యదర్శిగా దస్తగిరమ్మ, ఉపాధ్యక్షులుగా వాణి, రెండవ సహాయ కార్యదర్శిగా హబిన్, కోశాధికారిగా రమణమ్మను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి శ్యామలమ్మ, మిడ్డేమీల్స్ కార్మికులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వమే రైతులకు అండ..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో తమ నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు విత్తు నుండి విక్రయం వరకు సహకారం అందించి రైతులకు వెన్నుదన్నుగా నిలిస్తే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కనీసం రైతులకు సరిపడా యూరియా కూడా అందించలేకపోతుందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు యూరియా కోసం, ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వైసిపి ఆధ్వర్యంలో 9న రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌డిఒలకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్లు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, బిజివేముల పిచ్చిరెడ్డి, చెన్ను వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఎస్‌సిసెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజేషనల్ కార్యదర్శి పులిమి వెంకట రమేష్ రెడ్డి, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ కన్వీనర్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కొడవలూరు : 7వ తేదీన జరిగే సిఐటియు 7వ మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి తలారి నరసింహులు కోరారు. ఈనెల 7వ తేదీ ఆదివారం నార్త్ రాజుపాలెంలోని ఎఎంసి గోడౌన్‌లో మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సిఐటియు సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు అధికసంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

శాంతి భద్రతలను కాపాడాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు : సమాజంలో కఠినంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను కాపాడాలని, పిడతాపోలూరు టిడిపి నాయకులు పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు. ముత్తుకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా కె.ప్రసాద్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా శుక్రవారం మండల తెలుగు యువత అధ్యక్షుడు ఈపూరు మునిరెడ్డి, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పేట మహేష్, మండల కార్యదర్శి ఇనమాల మురళీ, పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి రామసుబ్బా రెడ్డి, వెంకటరమణయ్య, మధు, శేఖర్, ఎస్ఐను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానం చేశారు.

నూతన ట్రాన్స్‌ఫారం ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు గ్రామ ప్రజలు లోఓల్టేజీ సమస్యను ఎదుర్కొంటున్న కారణంగా శుక్రవారం హైఓల్టేజ్ నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు మండల విద్యుత్ శాఖ అధికారి జడరాయ పేర్కొన్నారు. బోగోలు మండలంలోని లో ఓల్టేజీ సమస్యలను ఎంఎల్ఎ కృష్ణారెడ్డి సహకారంతో లో ఓల్టేజ్ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు ఒక్కొక్కటిగా మారుస్తున్నామని తెలిపారు.

బాణసంచా పేలి ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-కోవూరు : శుక్రవారం తెల్లవారుజామున కోవూరులోని సత్రంవీధి ప్రాంతంలో గణేష్ నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో అపశృతి జరిగి తృటితో భారీప్రమాదం తప్పింది. కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ సమాచారం మేరకు.. కోవూరులోని సత్రంవీధి ప్రాంతంలో యథావిధిగా వినాయకచవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం రాత్రి అక్కడి నుంచి ఊరేగింపుగా విగ్రహం బయలుదేరింది. ఈ నేపథ్యంలో సత్రంవీధి ప్రాంతంకు వచ్చే సరికి సాయిబాబా మెడికల్స్ షాపు పక్కనే ఉన్న స్థలంలో ఈ గణేష్ ఉత్సవ నిర్వాహకులు మెట్ల ప్రాంతంలో పేలుడు సామగ్రిని నిల్వ ఉంచారు. ఈ నేపథ్యంలో రహదారిలో టపాసులు కాలుస్తుండగా అందులో ఉన్న నిప్పు రవ్వలు నిల్వ ఉన్న టపాసులపై పడి భారీ స్థాయిలో పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో ఆ ప్రాంతంలో ఉన్న ఎలక్ట్రికల్ స్కూటీ కూడా పేలిపోయింది. ఈ సంఘటనలో మెడికల్ షాపు యజమాని బ్రహ్మయ్య సతీమణి లక్ష్మి తీవ్రగాయాలయ్యాయి. అదే ప్రాంతంలో ఉన్న రాష్ట్రవ్బాబాకు గాయాలు కావడంతో 108లో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ రంగనాథ్ గౌడ్ సిబ్బందితో వెళ్లి నిశిత పరిశీలన చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యార్థులను లక్ష్య సాధన దిశగా నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ సిహెచ్ అనంతలక్ష్మి, చలపతిరావు ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భావి భారతావనికి ఉపాధ్యాయుల రూపకర్తలని వివిధ రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లి నాయకులను తయారు చేస్తారని గొప్ప ఉపాధ్యాయుల వల్లే గొప్ప వ్యక్తులుగా దిగ్గజాలు తయారవుతారన్నారు. నంతరం స్కూల్ అసిస్టెంట్లు ఐదుగురికి, ఎస్‌జిటిలకు పదిమందికి మొత్తం 15మంది ఉపాధ్యాయులకు సన్మానించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

టీచర్‌కు ఉత్తమ అవార్డు అందజేత

ప్రజాశక్తి-సంగం : సంగం జెడ్‌పి హైస్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు టి.సుబ్రహ్మణ్యం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికయ్యారు. గురుపూజోత్సవం టీచర్స్ డే సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన గురుపూజోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్, జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యంను పలువురు అధికారులు ఉపాధ్యాయులు అభినందించారు.

బసిరెడ్డికి ఉత్తమ అవార్డు



ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి మండలం నాగసముద్రం ఎస్‌సి కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాపన బసిరెడ్డి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం కలిగిరి జెడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్‌లో పాపన బసిరెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒ సురేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుముసముద్రంపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రుక్మిణి, గోళ్ల హరికృష్ణ, పి వెంకటేశ్వర్లు, షేక్.జిలాని బాషా, సి.హెచ్.శివకుమార్, డి.రఘునందన్, ఎం.రాజేష్, పి.రాము, వి.రజిని కుమారి, గోళ్ల.వెంకట రాజ, సి.ఆర్.ఎం.టి రఫీ తదితరులను, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఉత్తమ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి మండలంలోని ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది, వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అవార్డులు



ప్రజాశక్తి-ఉదయగిరి : మెట్టప్రాంతమైన ఉదయగిరికి చెందిన నలుగురు ఉపాధ్యాయులకు ఈ ఏడు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు దక్కాయి. నందిపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జాన్, గండిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని గాజుల షాహిద అఖ్తర్, వింజమూరు పాఠశాలలో పనిచేస్తున్న ఖాదర్ బాషా, జి అయ్యవారి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.ఫణి కుమార్‌కు అవార్డులు దక్కాయి. జిల్లా కలెక్టర్ ప్రాంగణంలోని తిక్కన భవనంలో శుక్రవారం జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ఒ.ఆనంద్ మెమెంటో, శాలువాతో వారిని సన్మానించారు. జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీ రావు, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆర్‌టిసి చైర్మన్, ఎపిసి డిఆర్‌ఒ డివై ఇఒలు పాల్గొన్నారు.

ఎస్‌టిల భూ వివాదాలకు నేడు ప్రత్యేక గ్రీవెన్స్ డే

ప్రజాశక్తి-బిట్రగుంట : షెడ్యూల్ తెగల భూ సమస్యల పరిష్కారం కోసం శనివారం కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో అర్జీల సేకరణ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు జరుగుతుందని తహాశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మండలంలోని గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రజాశక్తి-కొడవలూరు : షెడ్యూల్ తెగలకు చెందిన భూ వివాదాలను రెవెన్యూ పరిష్కరించడానికి శనివారం కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ డేను ఏర్పాటు చేస్తున్నట్లు తహాశీల్దార్ కే.స్ఫూర్తిరెడ్డి తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహించబడుతుందని కొడవలూరు మండలంకు చెందిన షెడ్యూల్ తెగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

In The Court of The Principal Junior Civil Judge : Nellore
O.S.No. 589 / 2023
Chinta Venkata Subba Reddy - Plaintiff
Vs
Eruvuru Sreedhar Reddy - Defendant

Notice to Defendant

Eruvuru Sreedhar Reddy
S/o **Srinivasulu Reddy**
Northrajupalem Village
Kodavaluru Mandal
SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే 9-9-2025ది** కి వాయిదా అయివున్నది. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేళ్ళ ఉపేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

Before The Principal District Judge Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 271 / 2025
Akuluru Kameswara Rao - Claimant
Vs
1. Sayyad Khadar Masthan
and 2 others - Respondents

Notice to 2nd Respondent

A. Chaitanya Sai
@ Annaluru Chaithanya Sai Kumar
S/o **Chennakesavulu @ China Kesavalu**
Rider of the Motor Cycle bearing No.AP-39-NB-6884, Residing at Parlapalli Village, Podalakuru Mandal, SPSR Nellore District-524345.

పై నెంబరు కేసులో క్లెయిమెంట్ మీపై యాక్సిడెంట్ నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే25-09-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

తాటి కళ్యాణ్ కుమార్, బి.ఎ., బి.ఎల్.,
ఎం.శ్రీనివాసులు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDLCHIEF JUDGE C.C.C.
AT :: SECUNDERABAD
O.P. No. 624 of 2024

Between:
Mr. Dhaneshwar @ Daneswar Sing @ Dhneshwar Chandel @ Dhaneshwar Chandel ...Petitioner
AND
Mr. Shankar M.K & Others ...Respondents

To.
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.2,00,000/- and the same is posted for your appearance on 07-10-2025. Court You are advised to appear on **07-10-2025** at about **10.30** a.m. before the said
At: Secunderabad
Date:05-09-2025

K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16. Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDL.CHIEF JUDGE C.C.C.
AT :: SECUNDERABAD
O.P. No. 667 of 2024

Between:
Mr. Adithya Sridhar @ Adithya ...Petitioner
AND
Mr. Shankar M.K & Others ...Respondents

To,
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.45,00,000/- and the same is posted for your appearance on 27-10-2025. You are advised to appear on **27-10-2025** at about 1**0.30** a.m. before the said Court
At: Secunderabad
Date:05-09-2025

K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDL. CHIEF JUDGE: C.C.C.
AT: SECUNDERABAD
O.P. No. 587 of 2024

Between:
Mr. Kannan Siva Sankara Pandian @ Kannan. S ...Petitioner
AND
Mr. Shankar M.K & Others ...Respondents

To.
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.
3. M/s. Vemuri Kaveri Travels Rep. by Vemuri Vinod Kumar, S/o Not known to the Petitioner, Aged about: Major, Occ: Business, Off Address: Shop No.18, Gupthas Square 60 Feet Road, Ongole, Ongole, Prakasham Dist, A.P. 523001. R/o, H.No. 4-375, Venkateshwaranagar, Ongole, Ongole-1, Prakasham District, A.P. 523001.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1 & 3) for compensation of Rs.15,00,000/- and the same is posted for your appearance on 14-10-2025. You are advised to appear on **14-10-2025** at about **10.30** a.m. before the said Court
At: Secunderabad
Date:05-09-2025

K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDL.CHIEF JUDGE: C.C.C.
AT: SECUNDERABAD
O.P. No. 665 of 2024

Between:
Mr. Ajith R @RAjith ...Petitioner
AND
Mr. Shankar M.K & Others ...Respondents

To.
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, A.P. - 524132.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.200,000/- and the same is posted for your appearance on 17-10-2025. You are advised to appear on **17-10-2025** at about **10.30** a.m. before the said Court
At: Secunderabad
Date:05-09-2025

K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad -16.
Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDL.CHIEF JUDGE: C.C.C.
AT :: SECUNDERABAD
O.P. No. 731 of 2024

Between:
Smt. Policepatel Padma & Others ...Petitioner
AND
Mr. Shankar M.K & Others ...Respondents

To,
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street. Venkatagiri (Other), Venkatagiri, Nellore District,A.P. - 524132.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.20,00,000/- and the same is posted for your appearance on 19-09-2025.
You are advised to appear on **19-09-2025** at about **10.30** a.m. before the said Court
At: Secunderabad
Date:05-09-2025

K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDL. CHIEF JUDGE: C.C.C.
AT: SECUNDERABAD
O.P. No. 595 of 2024

Between:
Smt. Dr. Maithili Bhaskar Rajendra ...Petitioner
AND
Mr. Shankar M.K & Others ...Respondents

To.
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.
3. M/s. Vemuri Kaveri Travels Rep. by Vemuri Vinod Kumar, S/o Not known to the Petitioner, Aged about: Major, Occ: Business, Off Address: Shop No.18, Gupthas Square 60 Feet Road, Ongole, Ongole, Prakasham Dist, A.P. 523001. R/o, H.No. 4-375, Venkateshwaranagar, Ongole, Ongole-1, Prakasham District, A.P. 523001.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1 & 3) for compensation of Rs.76,00,000/- and the same is posted for your appearance on 07-10-2025. You are advised to appear on 07-10-2025 at about 10.30 a.m. before the said Court
At: Secunderabad
Date:05-09-2025

K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9490132456